**e ESHAGNA**

ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును

RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.



Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

**యం. నాగేశ్వర రావు**

ఎడిటర్ గాయత్రి వార్తలు

సెల్ : 73860 45673



PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 14-12-2025 సంపుటి : 1 సంచిక :178 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-





## విశాఖలో కాగ్నిజెంట్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- రుషికొండ ఐటీ పార్కులోని హిల్-2పై మహతి ఫిన్‌టెక్ భవనంలో దీన్ని ఏర్పాటుచేశారు
- 'కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో 21.31 ఎకరాలను సంస్థకు కేటాయించాం
- 2029 నాటికి మొదటిదశ పూర్తి చేయడం ద్వారా 3,000 మందికి ఉపాధి అవకాశాలు
- 2033 నాటికి మూడు దశలను సంస్థ పూర్తి చేస్తుంది

..2వ పేజీలో

**విశాఖ:** విశాఖలో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. రుషికొండ ఐటీ పార్కులోని హిల్-2పై మహతి ఫిన్‌టెక్ భవనంలో దీన్ని ఏర్పాటుచేశారు. వెయ్యి సీటింగ్ కెపాసిటీతో దీన్ని తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. 'కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో 21.31 ఎకరాలను సంస్థకు కేటాయించాం. అందులో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఐటీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఐటీ క్యాంపస్‌ను సంస్థ మూడు దశల్లో రూ.1,583 కోట్లతో నిర్మించనుంది. తద్వారా

# ఒక విజన్‌తో ముందుకెళ్తున్నాం..

# అద్భుతాలు సాధిస్తున్నాం..!!

## నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి కేంద్రంగా విశాఖ: సీఎం చంద్రబాబు

- విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటి మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ
- నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోంది
- ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నాం

2లో




- కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి
- హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు
- భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు
- వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే..
- అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో ఉండే ప్రాంతం విశాఖపట్నం
- త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది... అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది...

**విశాఖపట్నం:** ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. "కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.. అదీ మన



# భారత్..కీలక అడుగు..!!

## చైనా వృత్తి నిపుణులకు గేట్లు బార్లా..
## వీసా నిబంధనల్లో భారత్ సడలింపులు..

- ఇరుదేశాల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యేందుకు ఇది కీలక అడుగు
- వ్యాపారాలకు నిపుణుల కొరత లేకుండా చూసుకోవచ్చని వెల్లడి
- ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాలని ఆ సందర్భంగా ఇద్దరు నేతలు పిలుపు
- సరిహద్దు వివాదాలు పక్కనపెట్టి అన్ని రంగాల్లో కలిసి పనిచేయాలి
- 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత చైనీయులకు ఇచ్చే వీసాలపై కఠిన ఆంక్షలు విధించింది
- బిజినెస్ వీసాల పరిశీలనను తీవ్రతరం చేసింది..
- వీసాలు పొందడంలో ఎదురయ్యే సమస్యలు పరిష్కారం అయ్యాయి..అధికారులు వెల్లడి

..2లో..

చైనా వృత్తి నిపుణులకు సాధ్యమైనంత వేగంగా బిజినెస్ వీసాలు ఇచ్చేలా భారత ప్రభుత్వం నిబంధనల్లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యేందుకు ఇది కీలక అడుగు కానుంది. సంబంధిత

**రాష్ట్రపతి, ప్రధాని సంతాపం...** అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము,




ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50వేలు ఎక్స్ గ్రేషియాను ప్రధాని మోదీ ప్రకటించారు.

## మాజీ ఉపసర్పంచ్ తెదేపా నేత చిలకా ఆనందరావుకు పరామర్శ



ఇటీవల అనారోగ్యానికి గురై గుంటూరులోని సంజీవి హాస్పిటల్ లో ఎడమ చేతి భుజానికి ఆపరేషన్ చేయించుకొని చికిత్స తీసుకుంటున్న చావపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ చిలకా ఆనందరావు ను గుంటూరు ఆసుపత్రిలో పరామర్శించి వైద్యులతో మాట్లాడిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివ ృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, ఎండ్రాయి మాజీ ఎంపీటీసీ చిలకా వెంకటేశ్వర్లు



# అల్లూరి జిల్లాలో...

## ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి లోయలో పడింది

## లోయలో పడిన ప్రైవేటు బస్సు.. 9 మంది మృతి

### అన్నవరం నుంచి భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది

### బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 35 మంది యాత్రికులు ఉన్నారు

# ఘోర ప్రమాదం..!!

- బస్సులోని ప్రయాణికులను చిత్తూరు జిల్లాకు చెందినవారిగా గుర్తించారు
- ఘటనాస్థలంలో 3 అంబులెన్స్‌లు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలు
- క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమం... భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలింపు
- జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం
- అల్లూరి సీతారామరాజు జిల్లాలో రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి లోకేశ్
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: హెూంమంత్రి అనిత

**చింతూరు:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి లోయలో పడింది. శుక్రవారం తెల్లవారుజామున చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో రాజుగారిమెట్ట వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 35 మంది యాత్రికులు ఉన్నారు. వీరిలో 9 మంది మృతిచెందారు. మరికొందరికి గాయాలయ్యాయి. మృతులను ఎస్‌వీ నాగేశ్వరరావు, శైలజారాణి, శ్యామల, సునంద, శివశంకర్, మధు, శ్రీకళ, ఉమారెడ్డి, కృష్ణకుమారిగా గుర్తించారు. ఘటనాస్థలికి చింతూరు పోలీసులు




చేరుకున్నారు. అన్నవరం నుంచి భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులోని ప్రయాణికులను చిత్తూరు జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. ఘటనాస్థలంలో 3 అంబులెన్స్‌లు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం





**గాయత్రి వార్తలు**

నియోజకవర్గంలోని రాజ కోటలో ,డా.కోడెల హాస్పిటల్ నందు డాక్టర్ కోడెల శివప్రసాదరావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం ప్రారంభించి ఆపరేషన్ జరిగిన వారికి కళ్ళజోళ్ల పంపిణీ చేసి అనంతరం హాస్పిటల్ ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ పాల్గొన్నారు.

# సంక్షేమ పాఠశాల ఆకస్మిక తనిఖీ



**గాయత్రి వార్తలు**

మండలంలోని స్టూవార్టుపురం గ్రామం లో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ పాఠశాల నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ..

# ఫ్లెక్సీలు, హోర్డింగులకు పన్ను తప్పనిసరి: కమిషనర్



**గాయత్రి వార్తలు**

మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు, బోర్డులు, హోర్డింగులకు తప్పనిసరిగా మున్సిపాలిటీలో పన్ను చెల్లించి, అనుమతులు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు స్పష్టం చేశారు. ఫ్లెక్సీలు, బోర్డులు, హోర్డింగుల ఏర్పాటుకు మున్సిపాలిటీ పన్ను తదితర అంశాలపై మున్సిపల్ కార్యాలయంలో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. నిబంధనలు పాటించాలని ప్రజలను కోరారు.

# ఆశ్రమంలో 90 మంచాలు అందించిన ఎమ్మెల్యే



**గాయత్రి వార్తలు**

మండలంలోని వెదుళ్ళపల్లి బధిరుల ఆశ్రమ పాఠశాలలో 6 లక్షల రూపాయలు విలువగల 90 మంచాలు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు.

# ఒక విజన్‌తో ముందుకెళ్తున్నాం..
# అద్భుతాలు సాధిస్తున్నాం..!!

**(మొదటిపేజి తరువాయి)** భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందుకెళ్తున్నాం..అద్భుతాలు సాధిస్తున్నాం"అని చంద్రబాబు అన్నారు.

**జాప్యం లేకుండా అనుమతులు: మంత్రి లోకేశ్**

కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. "రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపా యాలు



కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం"అని లోకేశ్ అన్నారు.

## భారత్.. కీలక అడుగు..!!

**(మొదటిపేజి తరువాయి)** అధికారులను ఉటంకిస్తూ 'రాయిటర్స్' వార్తా సంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ సడలింపుల వల్ల వీసా జాప్యాలు ఉండవని, దాంతో వ్యాపారాలకు నిపుణుల కొరత లేకుండా చూసుకోవచ్చని వెల్లడించింది. వీసా ఆమోద సమయాన్ని నాలుగు వారాల్లోపునకు కుదించడంతో పాటు కొన్ని పరిశీలన స్థాయుల్ని తొలగించారని అధికారులు వెల్లడించారు. రష్యా చమురు కొనుగోలు చేస్తున్నామనే నెపంతో అమెరికా భారత్‌పై భారీగా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఆ నేపథ్యంలోనే ఆగస్టులో షాంఘై సహకార సంస్థ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాలని ఆ సందర్భంగా ఇద్దరు నేతలు పిలుపునిచ్చారు. సరిహద్దు వివాదాలు పక్కనపెట్టి అన్ని రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో తాజా అడుగు పడింది. 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత చైనీయులకు ఇచ్చే వీసాలపై కఠిన ఆంక్షలు విధించింది. బిజినెస్ వీసాల పరిశీలనను తీవ్రతరం చేసింది. వీసాలు పొందడంలో ఎదురయ్యే సమస్యలు పరిష్కారం అయ్యాయని సదరు అధికారులు పేర్కొన్నారు.

## విశాఖలో కాగ్నిజెంట్ కార్యాలయాన్ని... ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

**(మొదటిపేజి తరువాయి)** 8,000 మందికి ఉపాధి లభిస్తుంది. 2029 నాటికి మొదటిదశ పూర్తి చేయడం ద్వారా 3,000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. 2033 నాటికి మూడు దశలను సంస్థ పూర్తి చేస్తుంది' అని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.

## ఆ హైకోర్టులో ఏదో జరుగుతోంది?

- సుప్రీం కీలక వ్యాఖ్యలు

తమిళనాడులోని కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి కేసు విచారణ సమయంలో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేసుల విచారణ, లిస్టింగ్‌ల వ్యవహారంలో మద్రాస్



హైకోర్టులో ఏదో తప్పిదం జరుగుతోందని అభిప్రాయపడింది. ఆ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ అందించిన నివేదికను పరిశీలించిన అనంతరం సర్వోన్నత న్యాయస్థానం ఈ విధంగా వ్యాఖ్యానించింది. కరూర్ తొక్కిసలాట ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తూ మద్రాసు హైకోర్టు ఆదేశించడాన్ని సవాలు సవాలు చేస్తూ విజయ్ నేతృత్వంలోని టీవీకే సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. ఈ విషయంలో చెన్నై బెంచ్‌లో ఏదో తప్పు జరుగుతోందని, కోర్టు అనుసరిస్తున్న నియమాలను పరిశీలిస్తామని వ్యాఖ్యానించింది. రిజిస్ట్రార్ జనరల్ అందించిన నివేదికను కక్షిదారులతో పంచుకొని వారి స్పందన తీసుకోవాలని ఆదేశించింది. తొక్కిసలాట ఘటనలో మద్రాస్ హైకోర్టు జోక్యం చేసుకున్న తీరుపైనా సుప్రీం కోర్టు గతంలో పలు ప్రశ్నలు లేవనెత్తింది. కరూర్ అనేది మదురై బెంచ్ పరిధిలో ఉంటే చెన్నై బెంచ్ ఎలా సిట్ ఏర్పాటుకు ఆదేశిస్తుందని ఆశ్చర్యం వ్యక్తం చేసింది. రోడ్‌షోలు నిర్వహించడానికి మార్గదర్శకాలను కోరుతూ పిటిషన్ దాఖలైతే.. సిట్‌తో దర్యాప్తు చేయాలని ఆదేశించడాన్ని సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. అంతేకాదు.. సీబీఐ దర్యాప్తును నిరాకరిస్తూ అంతకుముందు మదురై బెంచ్ ఇచ్చిన తీర్పునకు ఇది విరుద్ధంగా ఉందని పేర్కొంది.

## 'నా వ్యక్తిగత హక్కులు కాపాడండి.!'

### ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన డిప్యూటీ సీఎం పవన్

**సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లతోపాటు.. అనేక e-కామర్స్ సైట్‌లలో తన అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం తన వ్యక్తిగత అంశాలను ఉపయోగిస్తున్నాయని ఢిల్లీ హైకోర్టులో వ్యక్తిత్వ హక్కుల పిటిషన్ దాఖలు చేశారు పవన్ కల్యాణ్. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓ సారి లుక్కేయండి.**



వ్యక్తిగత హక్కులను కాపాడాలంటూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఏఐ వీడియోల నుంచి ప్రొటెక్షన్ కల్పించాలని కోర్టును కోరారు. తన అనుమతి లేకుండా ఫొటోలు, పేర్లు వాడడంపైనా అభ్యంతరం తెలిపారు. ముఖ్యంగా ఏఐ వీడియోలతో ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారన్నారు. గూగుల్, మెటా, ఎక్స్, ఈకామర్స్ సైట్లలో తన ఏఐ వీడియోలతో.. తప్పుడు ప్రచారం, మార్కెటింగ్ లాంటివి చేస్తున్నారని పవన్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు.. పవన్ వ్యక్తిగత హక్కుల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని.. సోషల్ మీడియా సంస్థలను ఆదేశించింది. గతంలో అజయ్ దేవగన్ కేసులో హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా ఇంకా ఆన్‌లైన్‌లోనే ప్రకటనలు ఉన్నాయని కోర్టుకు తెలిపారు పవన్ న్యాయవాది. పవన్ కళ్యాణ్ హక్కుల ఉల్లంఘన %ఖ=ా% లను మధ్యవర్తులకు సమర్పించాలని వారు వారంలోపు వాటిపై చర్య తీసుకోవాలని ఆదేశించారు న్యాయమూర్తి. తదుపరి విచారణ డిసెంబర్ 22 వాయిదా వేసింది.

## మరిన్ని చిక్కుల్లో ఇండిగో.. రంగంలోకి సీసీఐ

**ఢిల్లీ:** దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో చుట్టూ ఉచ్చు బిగుస్తోందా? అంటే అవుననే అంటున్నాయి అధికార వర్గాలు. అంతర్గత లోపాల కారణంగా వందల విమానాలు రద్దు చేసిన ఆ సంస్థపై ఇప్పటికే డీజీసీఏ దర్యాప్తు జరుపుతోంది. సంస్థ కార్యకలాపాలను ఓ కంట కనిపెడుతోంది. ఇప్పుడు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా కూడా రంగంలోకి దిగింది. అతిపెద్ద మార్కెట్ వాటా కలిగిన ఇండిగో.. పోటీ నిబంధనలనూ ఉల్లంఘించిందా? అనే అంశంపై ప్రాథమికంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దేశీయ పౌర విమానయాన రంగంలో దాదాపు 65శాతం మార్కెట్ వాటాతో అగ్రగామిగా ఉన్న ఇండిగో సంస్థ డిసెంబర్ 2 నుంచి వందల విమానాలను రద్దు చేసింది. దీంతో కొన్ని వేల మంది తమ ప్రయాణాలు రద్దై ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ దర్యాప్తు చేస్తోంది. పెద్దఎత్తున విమానాల రద్దుకు అతిపెద్ద మార్కెట్ వాటా కలిగి ఉండడం కూడా కారణమా? అనే కోణంలో సీసీఐ అంతర్గతంగా పరిశీలిస్తోంది. దీనిపై ఎలాంటి ఫిర్యాదూ రాలేదని, సుమోటోగా అంశాన్ని సీసీఐ పరిశీలిస్తోందని సీనియర్ అధికారి 'పీటీఐ'కి వెల్లడించారు. విమానయాన రంగంలో ఆధిపత్య స్థానం, నిర్దిష్ట మార్గాల్లో ఆధిపత్యం, ఆధిపత్య దుర్వినియోగం వంటి అంశాలను సీసీఐ పరిశీలిస్తోందని సంబంధిత అధికారి తెలిపారు. కాంపిటీషన్ యాక్ట్ ప్రకారం.. అత్యధిక మార్కెట్ వాటా కలిగి ఉండడం పోటీని ఉల్లంఘించినట్లు కాదు. ఒకవేళ ఆ ఆధిపత్య స్థానాన్ని దుర్వినియోగం చేస్తే పోటీ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని సంబంధిత అధికారి తెలిపారు. అందుబాటులో ఉన్న సమాచారం మేరకు ప్రాథమిక దర్యాప్తు చేసి, అందులో పోటీ నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సమగ్ర దర్యాప్తునకు ఆదేశించే అవకాశం ఉంటుంది. సమగ్ర దర్యాప్తులో సంస్థది తప్పని తేలితే జరిమానా విధించడం లేదా ముమ్ముందు అనైతిక వ్యాపార పద్ధతులకు పాల్పడకుండా నిరోధించే అధికారం సీసీఐకి ఉంది.




# తిరుమల వెళ్లేవారికి గుడ్‌న్యూస్..

### అందుబాటులోకి మరో మూడు ప్రత్యేక రైళ్లు..

**రోజూ లక్షల మంది తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచి వేల మంది ప్రజలు తిరుమలకు వెళుతుంటారు. దీంతో భక్తుల కోసం రైల్వేశాఖ రద్దీకి తగ్గట్లు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొస్తుంది. ఇప్పుడు మరో మూడు సర్వీసులను ప్రవేశపెట్టినట్లు తెలిపింది.**

తిరుమల శ్రీవారి భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త అందించింది. తిరుమల వెళ్లే ప్రయాణికుల కోసం మూడు ప్రత్యేక ట్రైన్లను అందుబాటులోకి తెచ్చింది. త్వరలో క్రిస్మస్, న్యూఇయర్ వస్తుండటంతో పాటు తిరుపతి వెళ్లేవారికి కోసం ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టింది. తిరుమలకు రోజు లక్షలాది మంది ప్రజలు వెళ్తుంటారు. హైదరాబాద్ నుంచి ఇక వేల మంది తరచూ తిరుపతి వెళుతుంటారు. దీంతో తిరుపతి వెళ్లే ట్రైన్లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంతో అటువైపు ప్రత్యేక సర్వీసులను ఎప్పటికప్పుడు తీసుకొస్తుంది. తాజాగా మరో మూడు స్పెషల్ రైళ్లను తీసుకొచ్చింది. తిరుపతి-చర్లపల్లి



(07000) రైలు ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ప్రతీ మంగళవారం సాయంత్రం 16.30 గంటలకు తిరుపతిలో బయల్దేరి తర్వాతి రోజు ఉదయం 8.15 గంటలకు చర్లపల్లికి వస్తుంది. ఇక చర్లపల్లి-తిరుపతి (07031) రైలు 19వ తేదీ నుంచి జనవరి 2 వరకు సర్వీసులు అందించనుంది. ఈ ట్రైన్ చర్లపల్లిలో సాయంత్రం 15.30 గంటలకు బయల్దేరి తర్వాతి రోజు ఉదయం 6.40 గంటలకు తిరుపతి రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుంది. ఇక పంధర్‌పూర్-తిరుపతి (07032) ట్రైన్ 21వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు సర్వీసులు అందించనుంది. ఇది పంధర్‌పూర్‌లో రాత్రి 20.00 గంటలకు బయల్దేరి తర్వాత రోజు రాత్రి 22.30 గంటలకు తిరుపతికి చేరుకుంటుందని రైల్వేశాఖ వెల్లడించింది. ఈ ట్రైన్లు దాదాపు అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో ఆగనున్నాయి.

# ఉప్పల్ స్టేడియంలో మెస్సి మ్యాచ్ శ్రీకాళహస్తి యువ క్రీడాకారుల కల నెరవేరింది

**– బొజ్జల రిషితా రెడ్డి ఆతిథ్యం యువ క్రీడాకారులకు ప్రత్యేక సంరక్షణ**

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 13, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**

" గోట్ ఇండియా టూర్ " సందర్భంగా హైదరాబాద్‌లో ఉప్పల్ స్టేడియం లో మెస్సి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫుట్బాల్ మ్యాచ్ నిర్వహించిరు ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ మ్యాచ్‌కు శ్రీకాళహస్తి నుండి యువ క్రీడాకారులను పంపిస్తానని ఇచ్చిన మాటను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి నిలబెట్టుకున్నారు. తన స్వంత నిధులతో యువ క్రీడాకారులను హైదరాబాద్‌కు పంపించి, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ మ్యాచ్‌ను శ్రీకాళహస్తి యువ క్రీడాకారులు ప్రత్యేక వి ఐ పి గ్యాలరీలో కూర్చొని ప్రత్యక్షంగా తిలకించారు. ప్రపంచ స్థాయి ఆటగాడు లియోనెల్ మెస్సి ఆటను దగ్గర నుంచి చూసే అరుదైన అవకాశాన్ని పొందిన యువత ఆనందోత్సాహాలతో మునిగిపోయారు.

– బొజ్జల రిష్టమ్మ బాలికలకు ప్రత్యేక అతిథ్యం

ఈ సందరరేగా హైదరాబాద్‌కు బయలుదేరిన శ్రీకాళహస్తి యువ క్రీడాకారులు, బాలికలకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి తన స్వగృహంలో స్వంత బిడ్డల వలే ఆతిథ్యం అందించారు. బాలికలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి క్షణం జాగ్రత్తలు తీసుకుంటూ, వారి భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. యువ క్రీడాకాలతో పాటు రిషితమ్మ, వారి అక్క పద్మ, పిల్లలు కలిసి తిలకించారు

ఫుట్‌బాల్‌పై ఆసక్తి ఉన్న యువతకు ప్రపంచస్థాయి ఆటను ప్రత్యక్షంగా చూపించి, క్రీడలపై ఉన్న మక్కువను మరింత పెంపొందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రయత్నం సఫలమైంది. యువతలో క్రీడాసూర్తిని నింపేలా చేసిన ఈ కార్యక్రమం భవిష్యత్తులో మంచి క్రీడాకారులను తయారు చేయాలన్న ఆశయానికి నిదర్శనంగా నిలిచింది.



– యువ క్రీడాకారుల ఆనందోత్సవం

ఈ సందరరేగా యువ క్రీడాకారులు మాట్లాడుతూ, "ప్రత్యక్షంగా మెస్సి ఆటను, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ మ్యాచ్‌ను చూడటం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి గొప్ప అవకాశం మాకు కల్పించిన నారా చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ కి, అలాగే మా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు. బయలుదేరిన క్షణం నుంచి తిరిగి చేరేవరకు మా యోగక్షేమాలను నిరంతరం తెలుసుకుంటూ, తన సొంత బిడ్డల వలే మమ్మల్ని చూసుకున్నారని యువ క్రీడాకారులు ప్రశంసించారు. "ప్రపంచ స్థాయి ఆటగాళ్లను ప్రత్యక్షంగా చూడటం మా భవిష్యత్తును మరింత మెరుగుపరుస్తుంది" అంటూ వారు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న రాంబాబు.

**గాయత్రి వార్తలు**




డి.ఎస్.పి జగదీష్ ని నేషనల్ ఫండమెంటల్ లీగల్ రేట్స్ టూ సిటిజెన్ %ఆ% కన్స్యూమర్ ఇంప్లీమెంట్ ఆలపాటి రాంబాబు నేషనల్ ఫండమెంటల్ లీగల్ రేట్స్ టూ సిటిజెన్ %ఆ% కన్స్యూమర్ ఇంప్లీమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వేల్పుల మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుతామన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసే తమ వంతు కృషి చేయాలని కోరారు.

# నిరుపేదల సేవే నిజమైన క్రిస్మస్ : సీపీఐ నాయకులు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**



క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని డాక్టర్ జె.డి. థామస్ సహాయ సహకారాలతో సీపీఐ ప్రజాసంఘాల నాయకులు శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగవ వార్డు నక్క హరిజనవాడలో 35 నిరుపేద కుటుంబాలకు బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. ఈ సందరరేగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ, పండుగలు ఆరాటోలకే పరిమితం కాకుండా నిరుపేదలకు సహాయం చేయడమే నిజమైన పండుగ భావమని తెలిపారు. బీదలు, బలహీన వర్గాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. నిరుపేదలకు సేవ చేయడమే నిజమైన క్రిస్మస్ పండుగ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనమాల గురవయ్య, చారులత, హరి, జాన్, మురళి, జనార్ధన్‌తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు. నాయకుల ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు.

# అశేష జనసంద్రంలో రంగినేని చెంచయ్య నాయుడు ప్రమాణస్వీకారం

**– రంగినేని చెంచయ్య నాయుడు అనే నేను అనే మాట శ్రీకాళహస్తి చరిత్రలో నిలిచిన ఘట్టం**

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 13, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రంగినేని చెంచయ్య నాయుడు మరియు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. చెంచయ్య నాయుడు ప్రమాణస్వీకారం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రమాణస్వీకారానికి ముందు వీఆర్



అతిథి గృహం నుంచి నాలుగు మాడా వీధుల మీదుగా మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు అశేషంగా పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి సవితమ్మ , మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. అలాగే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, పులివర్తి నాని , మురళీమోహన్ , టుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, బీజేపీ నేత కోలా ఆనంద్ తదితర ముఖ్య నాయకులు పాల్గొని చెంచయ్య నాయుడికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణస్వీకార అనంతరం మాట్లాడిన చెంచయ్య నాయుడు, రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు విందు ఏర్పాటు చేయడం ద్వారా ఆయన ఆతిథ్యాన్ని చాటుకున్నారు. భారీ జనసంద్రం, ప్రముఖుల హాజరు, ఉత్సాహభరిత ర్యాలీతో ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి రాజకీయ వర్గాల్లో విశేష చర్చకు దారి తీసింది. ముఖ్యంగా రంగినేని చెంచయ్య నాయుడు ప్రమాణస్వీకారం పట్టణంలో చరిత్రలో మిగిలిపోతుంది అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు

# పల్లె నిద్ర కార్యక్రమం లో పాల్గొన్న SI P.నవీన్ కుమార్ గారు

**వెలేరుపాడు 13, డిశంబర్: గాయత్రి వార్తలు :**





వెలేరుపాడు మండలంలో ఉన్న రుద్రంకోట గ్రామంలో శనివారం ఎస్ ఐ పి. నవీన్ కుమార్ తన సిబ్బందితో కలిసి పల్లె నిద్ర కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ పి. నవీన్ కుమార్ గ్రామస్థులతో గ్రామ వివరాలు సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.అదేవిధంగా గ్రామస్తులకు పేకాట, కోడిపందేలు,జూదం వంటివి ఆడొద్దు అని,మత్తు పదార్థాలకు నేటి యువత దూరంగా ఉండాలని అన్నారు.యువత మంచి మార్గంలో వెళ్ళి ఉన్నత చదువులు అభ్యసించి మంచి ఉద్యోగాలు పొందాలని కోరారు.పేదలకు ఉన్న ఏకైక ఆస్తి చదువే అని తెలిపారు.గ్రామంలో ఏమైనా అసాంఘిక కార్యక్రమాలు ఎవ రైనా చేపట్టితే తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు సూచించారు.అనంతరం గ్రామంలో చదువుకుంటున్న చిన్న పిల్లలతో చదువు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్ సిబ్బంది రాంప్రసాద్,మురళి,సురేష్,దుర్గ ప్రసాద్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భానోదయ కలంకారి వర్క్‌షాప్‌కు ప్రముఖుల సందర్శన

**– కళాకారిణిని అభినందించిన మంత్రి సవిత**

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



కలంకారి హస్తకళల అభివృద్ధి దిశగా రాష్ట్ర మంత్రి శ్రీమతి సవిత భానోదయ కలంకారి వర్క్‌షాప్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా టీటీడీ బోర్డు మెంబర్ సుచరిత , పసుపులేటి హరిప్రసాద్ , శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి కలిసి వర్క్‌షాప్‌ను పరిశీలించారు. కలంకారి కళాకారిణి చేస్తున్న హస్తకళా పనులను ఆసక్తిగా వీక్షించిన మంత్రి సవిత , వారి ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందించడం ద్వారా కళాకారుల జీవనోపాధి మరింత మెరుగుపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భానోదయ కలంకారి వర్క్‌షాప్‌లో తయారవుతున్న ఉత్పత్తుల నాణ్యత, డిజైన్, మార్కెటింగ్ అవకాశాలపై ప్రతినిధులు చర్చించారు. ప్రభుత్వం తరఫున కలంకారి హస్తకళలకు మరింత మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రముఖుల సందర్శనతో భానోదయ కలంకారి వర్క్‌షాప్ కళాకారుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. సంప్రదాయ కలలకు ప్రభుత్వ అండగా నిలుస్తున్న ఈ ప్రయత్నం ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం"ప్రత్యేక రోడ్ సేఫ్టీ డ్రైవ్.

**గాయత్రి వార్తలు**



జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం "ప్రత్యేక రోడ్డు భద్రత డ్రైవ్ పోలీస్ అధికారులు నిర్వహించారు. రోడ్డు భద్రత డ్రైవ్ లో రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారిపై 334 కేసులు నమోదు చేసి రూ. 2,54,755/- జరిమానా విధించారు. గుంటూరు జిల్లాలో ఇటీవలి కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని, ఆ రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను, నియంత్రించడానికి చేపట్టవలసిన రోడ్డు భద్రతల గురించి వివరించారు.

# పొన్నూరు రూరల్ ఎస్సైగా శ్రీహరి బాధ్యతలు స్వీకరణ

**గాయత్రి వార్తలు**

జిల్లా,పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా శ్రీహరి నియమితులయ్యారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయగా, శనివారం శ్రీహరి బాధ్యతలు స్వీకరించారు. రూరల్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడానికి ప్రజల సహకారంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.




# దేవస్థానం ఈఈ మురళీధర్ రెడ్డి మృతి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు : రిపోర్టర్: రంజిత్**

శ్రీకాళహస్తి దేవస్థానం ఈఈ మురళీధర్ రెడ్డి ఆకస్మిక మరణ వార్త విని శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్,జీ. గోపి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రౌడీ జనార్దన్ ప్లాన్ ఏంటి..?



విజయ్ దేవరకొండ కింగ్ మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు. జెర్సీ తర్వాత గౌతం తిన్ననూరి నుంచి వస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై భారీ హైప్ ఉంది. విజయ్ దేవరకొండ కింగ్ మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు. జెర్సీ తర్వాత గౌతం తిన్ననూరి నుంచి వస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై భారీ హైప్ ఉంది. ఐతే ఈ సినిమా విషయంలో ఆడియన్స్ అంచనాలు తారుమారయ్యాయి. విజయ్ వరకు ఓకే కానీ సినిమాను గౌతం ఫుల్ సాటిస్ఫైడ్ గా తీయడంలో విఫలమయ్యాడు. ఐతే కింగ్ డమ్ తో కమర్షియల్ హిట్ కొట్టాలని చూసిన విజయ్ కి నిరాశ తప్పలేదు. సినిమా విషయంలో ఎక్కడ తప్పు జరిగింది అన్న విశ్లేషణలు చేస్తున్నారు. కింగ్ డమ్ కి సీక్వెల్ కూడా ఉందని హింట్ ఇచ్చారు. మరి రిజల్ట్ చూశాక సీక్వెల్ ని తీస్తారా లేదా అన్నది చూడాలి. రవికిరణ్ కోలా డైరెక్షన్ లో.. ఇక ఇదిలాఉంటే విజయ్ దేవరకొండ నెక్స్ట్ రౌడీ జనార్ధన్ అనే సినిమా చేస్తున్నాడు. రవికిరణ్ కోలా డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో మహానటి కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. దిల్ రాజు నిర్మిస్తున్న రౌడీ జనార్ధన్ సినిమా ఇప్పటికే సెట్స్ మీద ఉంది. ఈ సినిమా రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో లవ్ కం యాక్షన్ ఎంటర్టైనర్ గా వస్తుంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో ఫస్ట్ టైం రాయలసీమ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో చేస్తున్న కారణంగానే ఆమధ్య కింగ్ డం ఈవెంట్ తిరిపతిలో జరిగితే చితూరు యాసలో మాట్లాడాడు విజయ్. ఐతే కింగ్ డ మొదటి షోతో పాజిటివ్ టాక్ తో మొదలైనా చిన్నగా యావరేజ్ టాక్ తెచ్చుకుని ఫైనల్ గా ఫెయిల్యూర్ అటెంప్ట్ అయ్యింది. ఈ సినిమా ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేదని టాక్. ఐతే ఈ టైంలో రౌడీ జనార్ధన్ మీదే తన హోప్స్ పెట్టుకున్నాడు విజయ్ దేవరకొండ. ఆల్రెడీ వరుస ఫ్లాపులతో దిల్ రాజు కూడా విజయ్ సినిమా మీదే గురి పెట్టుకుని ఉన్నాడు. విజయ్ కి పర్ఫెక్ట్ టైటిల్.. విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధన్ ఇటు నిర్మాతకు, అటు హీరోకి ఒక మంచి హిట్ ఇవ్వాలి. ఐతే రౌడీ జనార్ధన్ అప్డేట్స్ విషయంలో మేకర్స్ ఆచి తూచి అడుగులేస్తున్నారు. సినిమా రిలీజ్ ఎప్పుడన్న క్లారిటీ లేదు. చెప్పడానికి అయితే 2026 సమ్మర్ కి తెచ్చే ప్లాన్ ఉందట. రౌడీ జనార్ధన్ విజయ్ కి పర్ఫెక్ట్ టైటిల్. విజయ్ ని మీడియాలో అంతా కూడా రౌడీ బోయ్ అనేస్తారు. అంతేకాదు విజయ్ దేవరకొండ కూడా తన ఫ్యాన్స్ ని రౌడీస్ అని పిలుస్తాడు. విజయ్ దేవరకొండ క్లాత్ బ్రాండ్ నేం కూడా రౌడీనే. సో ఇన్ని కలిసి వచ్చేలా టైటిల్ ఉంది కాబట్టి సినిమాకు ఇది కలిసి వచ్చే అంశమే అని చెప్పొచ్చు. విజయ్ దేవర కీర్తి సురేష్ చేసిన మహానటి సినిమాలో నటించాడు. కానీ కీర్తి సురేష్ తో సీన్స్ లేవు. ఐతే రౌడీ జనార్ధన్ లో ఈ ఇద్దరు కలిసి నటిస్తున్నారు. ఈ సినిమానే కాదు దిల్ రాజు బ్యానర్ లో వస్తున్న ఎల్లమ్మ సినిమాలో కూడా కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుంది.

# డైరెక్టర్ గా షాక్ ఇచ్చిన చిరుత పిల్ల!



ఓడలు బళ్లు అవుతాయి. బళ్లు ఓడలవుతాయంటారు. తాజాగా ఈ మాట మరోసారి నిజం చేసేలా ఉంది ముంబై బ్యూటీ నేహాశర్మ. ఓడలు బళ్లు అవుతాయి. బళ్లు ఓడలవుతాయంటారు. తాజాగా ఈ మాట మరోసారి నిజం చేసేలా ఉంది ముంబై బ్యూటీ నేహాశర్మ. ఈ బ్యూటీ టాలీవుడ్ కి చిరుత సినిమాతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తొలి సినిమాతోనే గ్రాండ్ హిట్ అందుకుంది. కానీ ఆసక్సెస్ ని కంటున్యూ చేస్తూ తెలుగులో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. రెండు..మూడు తెలుగు సినిమాలతోనే బాలీవుడ్ కి పరిమితమైంది. హాట్ బ్యూటీ కొత్త అవతారం: కెరీర్ ఆరంభంలోనే హిందీ అవకాశాలతో బిజీ అయింది. కానీ నటిగా మాత్రం రావాల్సినంత గుర్తింపు రాలేదు. ఖాళీగా లేకుండా దశాబ్దం పాటు ప్రయాణాన్ని కొనసాగించింది గానీ ఇండస్ట్రీలో నటిగా తన మార్క్ మాత్రం వేయలేకపోయింది. సినిమా ల్లో నటికంటే? సోషల్ మీడియాలో చిట్టిపొట్టి దుస్తుల్లోనే ఎక్కువగా ఫేమస్ అయింది. ఇన్ స్టా వేదికగా అమ్మడు చేసే అందాల రచ్చ అంతా ఇంతా కాదు.నిర్మాతగా స్టార్ హీరో: తాజాగా ఈ బ్యూటీ దర్శకురాలిగా కొత్త ప్రయాణానికి రెడీ అవుతోంది. అదీ ఆషామాషీ చిత్రం కాదు. ఏకంగా ఓ భారీ యాక్షన్ చిత్రానికే సంకల్పించింది. ఇందులో సిద్దాంత్ చతుర్వేది, మోహిత్ కీలక పాత్రలు పో షిస్తున్నారు. 1985 నేపథ్యంలో సాగే పిరియాడిక్ చిత్రమిది. ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది చిన్న చితాకా హీరో కాదు. నేహాశర్మ ట్యాలెంట్ ను నమ్మి ఏకంగా బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగణ్ కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి రెడీ అవుతున్నారు.ఇదో సంచలనం: ఆయన సొంత నిర్మాణ సంస్థలోనే ఈ చిత్రం నిర్మాణం కానుంది. దీంతో నేహా శర్మ పేరు మరోసారి నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. అమ్మడిలో క్రియేటివ్ యాంగిల్ కూడా ఉందా? అని చర్చించుకుంటున్నారు. ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి ఎరుక? అన్నట్లు ఎవరి ట్యాలెంట్ ఎంత? అన్నది ముందే అంచనా వేయ లేం. నటిగా ఫేం సాధించలేని బ్యూటీ దర్శకురాలిగా సక్సెస్ అయితే? ఆమె జాతకమే మారిపోతుంది. అసలే బాలీవుడ్ లో లేడీ డైరెక్టర్లు చాలా తక్కువ. క్రియేటివ్ రంగంలో మహిళలు కూడా రాణించాలని మేథా వర్గం కోరుకుంటోన్న నేపథ్యంలో? నేహా శర్మ కెప్టెన్ కుర్చీ ఎక్కడం ఇప్పుడో సంచలనం

# చాహల్ తో విడాకులపై ధనశ్రీ రియాక్షన్..




ఏం జరుగుతోందో అర్థం కాలేదు! ప్రముఖ నటి ధనశ్రీ టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ తో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే..అయితే ఈ విడాకులపై ఆమె తాజాగా ఓపెన్ అయ్యారు.ప్రముఖ నటి ధనశ్రీ టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ తో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే..అయితే ఈ విడాకులపై ఆమె తాజాగా ఓపెన్ అయ్యారు. తాజాగా ఒక పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె.. చాహల్ తో విడాకుల విచారణ జరిగేటప్పుడు కోర్టులో జరిగిన భావోద్వేగ క్షణాలను గుర్తు చేసుకుని కన్నీళ్లు పెట్టుకుంది. ముఖ్యంగా విడాకులు తీసుకోవాలని ముందే డిసైడ్ అయినప్పటికీ.. కోర్టులో ఎందుకో తాను తన భర్త నుంచి విడిపోతుండడంతో తట్టుకోలేక కన్నీటి పర్యంతమయ్యానని చెప్పుకొచ్చింది. ఈమె మాటలు బట్టి చూస్తే భర్తతో విడిపోవడం ఇష్టం లేదేమో అనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు అభిమానులు. కోర్టులో విడాకుల విచారణపై ధనశ్రీ ఎమోషనల్ కామెంట్స్.. విడాకుల విచారణ సమయంలో కోర్టులో ఏం జరిగింది అనే విషయంపై ధన శ్రీ మాట్లాడుతూ.. "విడాకులు తీసుకోవాలని ఇద్దరం ముందే నిర్ణయించుకున్నాము. కానీ కోర్టులో విడాకుల విచారణ జరుగుతున్నప్పుడు అనుకోకుండానే నేను భావోద్వేగానికి గురయ్యాను.అందరి ముందు కేకలు వేయడం మొదలుపెట్టాను. ఆ సమయంలో నా లోపల ఏం జరుగుతోందో కూడా బయటకి చెప్పలేని పరిస్థితిలో ఉన్నాను. దాంతో కేకలు వేస్తూ ఏడుస్తూనే ఉన్నాను. కోర్టు తీర్పు రాగానే చాహల్ ముందుగా బయటకు వెళ్లిపోయారు. ఇప్పటికీ ఆ ఘటన ఇంకా నాకు గుర్తుంది "అంటూ ఆ చేదు జ్ఞాపకాలను గుర్తుచేసుకుంది. టీ షర్టు వివాదంపై కూడా స్పందించిన ధనశ్రీ.. ఇదిలా ఉండగా కోర్టు విచారిస్తున్న సమయంలో చాహల్.. "బి యువర్ ఓన్ షుగర్ డాడీ" అనే టెక్స్ ఉన్న టీ షర్టు ధరించడంతో అది కూడా వివాదంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై ఆమె మాట్లాడుతూ.." ఈ షర్ట్ కంటే ముందే ప్రజలు నన్ను నిందిస్తారని తెలుసు. అయితే కోర్టులో చాహల్ టీ షర్టుపై టెక్స్ ను నేను గమనించలేదు. కోర్టు నుంచి బయటకు వచ్చిన తర్వాత చాహల్ షర్ట్ వీడియోలు వైరల్ అయ్యాయి. ఇలాంటివి ఏమైనా ఉంటే పర్సనల్గా పంపించాలి కాని ఇలా టీషర్టు రూపంలో సందేశం ఇవ్వడం ఏంటి?" అంటూ కూడా ఆమె ప్రశ్నించింది. అంతేకాదు ఈ విషయంలో ఇంకా పరిణితి చెందాలి అని పరోక్షంగా చాహల్ కి చురకలంటించింది ధనశ్రీ. ధనశ్రీ వర్మ చాహల్ ను 2020లో వివాహం చేసుకున్నారు. మనస్పర్థలు రావడంతో 2025లో విడాకులు తీసుకొని వివాహ బంధానికి ముగింపు పలికారు. ధనశ్రీ కెరియర్ విషయానికి వస్తే.. దంత వైద్యురాలిగా కెరియర్ ఆరంభించిన ఈమె.. ఆ తర్వాత డాన్స్, నటనపై మక్కువ ఉండటంతో యూట్యూబ్ ద్వారా మొదట భారీ పాపులారిటీ అందుకుంది. ఆ తర్వాత వెండితెరను కెరియర్ గా ఎంచుకున్న ఈమె.. కొరియోగ్రాఫర్ గా మారి పలు చిత్రాలకు పనిచేసింది.అలా 2021 లో వచ్చిన తమిళ చిత్రం 'మాస్టర్' సినిమాలో ఒక పాటకు కొరియోగ్రఫీ కూడా చేసింది. ఆలాగే హిందీలోని పలు చిత్రాలకి కొరియోగ్రాఫర్ గా పనిచేసింది ధనశ్రీ.ఆరేళ్ల ప్రాయం నుంచి భరతనాట్యం నేర్చుకున్న ఈమె తన వృత్తిని కొరియోగ్రాఫర్ గా కొనసాగించాలని కూడా నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇకపోతే కొరియోగ్రాఫర్ గానే కాకుండా నటిగా కూడా కెరియర్ మొదలుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే దిల్ రాజు నిర్మాణంలో తెరకెక్కుతున్న తెలుగు సినిమా 'ఆకాశం దాటి వస్తావా' సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది.

# లోకేష్.. సంక్లిష్ట స్థితి దాటాల్సిందే..?



లోకేష్ కనకరాజ్ డైరెక్టోరియల్ మూవీస్ అనగానే ఆడియన్స్ అంతా అదేదో పూనకాలు వచ్చిన వారిలా ఊగిపోతుంటారు. %లోకేష్ కనకరాజ్ డైరెక్టోరియల్ మూవీస్ అనగానే ఆడియన్స్ అంతా అదేదో పూనకాలు వచ్చిన వారిలా ఊగిపోతుంటారు. తమిళ్ లోనే కాదు తెలుగులో కూడా ఆయన అంత వైబ్రేషన్స్ తెచ్చాడు. తప్పేం లేదు ఖైదీ, విక్రం సినిమాలు చూస్తే ఆయన ఈ క్రేజ్ కు అర్హుడనే భావన వస్తుంది. ఐతే ఎప్పుడైతే అంచనాలు పెరుగుతాయో అప్పుడు అసలు స్టోరీ మొదలవుతుంది. కూలీ కాదు లియో టైం లోనే లోకేష్ డిజప్పాయింట్ చేశాడు. ఆ సినిమాకు ముందున్న బజ్ వేరు సినిమా రిలీజ్ అయ్యాక వచ్చిన వసూళ్లు వేరు. లోకేష్ డైరెక్టర్ గా ఫెయిల్.. ఎల్.సి.యు అంటూ లోకేష్ సినిమాలకు లేనిపోని క్రేజ్ తెచ్చి అతని క్రేజే ఆతని సినిమాకు అడ్డుగా మారేలా చేస్తున్నారు. ఐతే కూలీ సినిమా రజనీ, నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ ఇంత స్టార్ కాస్ట్ ఉన్నా కూడా లోకేష్ డైరెక్టర్ గా ఫెయిల్ అయ్యాడు. సినిమాలో కొన్ని మెరుపులు మాత్రమే ఆ ఇది లోకేష్ సినిమా అనేలా ఉన్నాయి తప్ప మిగతాది ఏమి లేదు. ఐతే లోకేష్ కనకరాజ్ నెక్స్ట్ ఖైదీ 2 చేస్తాడని అనుకుంటే దానికన్నా ముందు మరో భారీ మల్టీస్టారర్ ప్లాన్ చేస్తున్నాడట. విక్రం లాంటి హిట్ ఇచ్చిన కమల్ తో లోకేష్ మరో సినిమాకు రెడీ అవుతున్నాడట. ఇక్కడ మరో క్రేజీ థింగ్ ఏంటంటే ఆ సినిమాలో సూపర్ స్టార్ రజనీకాంత్ కూడా ఉంటారట. రజనీ, కమల్ ఇద్దరినీ కలిపి లోకేష్ సినిమా తీయాలని అనుకుంటున్నాడు. ఇది చాలా పెద్ద సాహసమే అని చెప్పొచ్చు. హేమాహేమీలే ఈ ఇద్దరినీ ఒక సినిమాలో పెట్టడానికి ముందుకు రాలేదు. కెరీర్ మొదట్లో ఇద్దరు కలిసి నటించినా కూడా ఎవరికి వారు సూపర్ స్టార్స్ గా మారాక అది జరగలేదు. ఐతే లోకేష్ మాత్రం ఈ ఇద్దరితో సినిమా చేయాలని ఫిక్స్ అయ్యాడట. ఐతే స్టార్స్ ని పెట్టుకోవడం వరకు ఓకే కానీ వాళ్ల ఇమేజ్ కి తగిన స్కోప్ ఇవ్వాలి. కూలీ చూశాక లోకేష్ డైరెక్షన్ మీద అనుమానం వచ్చేలా చేసుకున్నాడు. మరి రజనీ, కమల్ సినిమా అయినా ఇద్దరిని సరిగా వాడుకుంటాడా లేదా అన్నది డిస్కషన్ జరుగుతుంది. లోకేష్ మాత్రం ఈసారి తన ఒరిజినల్ టాలెంట్ ఏంటో చూపిస్తా అని అంటున్నాడు. సో ఈ ప్రాజెక్ట్ ముందుకొస్తే మాత్రం కార్తితో తీయాల్సిన ఖైదీ 2 వెనక్కి వెళ్లినట్టే లెక్క. మరి లోకేష్ ఏం ఆలోచిస్తున్నాడో కానీ అతని ఫ్యాన్స్ మాత్రం కూలీ లో మిస్సైన ఫైర్ ని తన నెక్స్ట్ సినిమాలో చూడాలని ఫిక్స్ అయ్యారు.

# దీపికా పదుకొనె 100 రోజుల యుద్ధం.. కండీషన్స్ అప్లై..!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక పదుకొనె సౌత్ సినిమాల మీద ఆసక్తి చూపిస్తుంది. అమ్మడు ఇప్పటికే ప్రభాస్ తో కల్కి 2898 **AD** సినిమాలో నటించింది.బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక పదుకొనె సౌత్ సినిమాల మీద ఆసక్తి చూపిస్తుంది. అమ్మడు ఇప్పటికే ప్రభాస్ తో కల్కి 2898 **AD** సినిమాలో నటించింది. ఆ సినిమాలో సుమతి రోల్ లో తన మార్క్ చాటింది. కల్కి 2 లో కూడా దీపిక ఉంటుందని తెలిసిందే. కల్కి తర్వాత దీపికా పదుకొనె పుష్ప రాజ్ మూవీ అదే మన అల్లు అర్జున్ 22వ సినిమాలో ఫ్లేస్ అయ్యింది. అట్లీతో అల్లు అర్జున్ చేస్తున్న సైఫై మూవీ లో దీపిక పదుకొనె భాగం అవుతుంది. ఆమెతో పాటు రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ కూడా ఈ సినిమాలో ఉంటారని టాక్. అల్లు అర్జున్ 3 వేరియేషన్స్ లో.. వాళ్లందరిలో దీపిక పదుకొనేదే మెయిన్ రోల్ అని తెలుస్తుంది. మిగతా ఇద్దరు ముగ్గురు హీరోయిన్స్ ది జస్ట్ క్యామియో రోల్ లా ఉంటాయట. అట్లీ ఈ సినిమాను చాలా ప్రెస్టీజియస్ గా తెరకెక్కిస్తున్నాడు. హాలీవుడ్ రేంజ్ ట్రీట్ మెంట్ తో ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తుంది. అంతేకాదు సినిమాలో కనిపిస్తారట. ఐతే ఈ సినిమా కోసం దీపిక పదుకొనె బల్క్ డేట్స్ ఇచ్చినట్టు తెలుస్తుంది. సినిమాలో ఆమె వారియర్ రోల్ లో నటిస్తుంది. ఈ సినిమాను మోషన్ కాప్చర్ టెక్నాలజీతో షూట్ చేస్తున్నారు. ఇండియన్ తెర మీద ఇలాంటి సినిమాలు చాలా అరుదు. ఐతే ఈ సినిమా కోసం దీపిక పదుకొనె 100 రోజుల పాటు డేట్స్ ఇచ్చినట్టు తెలుస్తుంది. సో హండ్రెడ్ డేస్ అల్లు అర్జున్ సినిమాకే దీపిక పనిచేయాల్సి ఉంటుంది. తప్పకుండా దీపిక పదుకొనె ఈ సినిమాకు ప్లస్ అవుతుందని అంటున్నారు. దీపికా 100 డేస్ డేట్స్.. దీపికా 100 డేస్ డేట్స్ కి భారీ మొత్తంలోనే ఛార్జ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. దీపిక పదుకొనె సౌత్ సినిమాల్లో నటించడం ఆమె ఫ్యాన్స్ కి కూడా క్రేజీగా ఉంది. ఐతే ఇప్పుడు సౌత్, నార్త్ అనే తేడా లేకుండా ఇండియన్ సినిమాగా చూస్తున్నారు కాబట్టి తప్పకుండా బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ అంతా కూడా సౌత్ సినిమాల్లో నటించే ఛాన్స్ ఉంది. దీపికా ఇచ్చిన 100 డేస్ లో షూటింగ్ పూర్తి చేయాలి లేదంటే మళ్లీ కష్టమవుతుందని మేకర్స్ భావిస్తున్నారట. కల్కి తర్వాత వెంటనే అల్లు అర్జున్ సినిమా ఓకే చేయడం చూస్తుంటే దీపిక తెలుగులో కూడా మరిన్ని సినిమాలు చేసే ప్లాన్ లోనే ఉందనిపిస్తుంది. మరి %ూూూ% 22 సినిమాకు దీపిక ఎంత మేరకు ప్లస్ అవుతుంది అన్నది చూడాలి.

# ఏందమ్మా జాకీ ఈ పులి వేషం?



అందాన్ని అందంగా ప్రెజెంట్ చేయడం ఒక కళ. ఈ కళలో చాలా ఆరితేరిపోయింది జాక్విలిన్ ఫెర్నాండెజ్. ఈ శ్రీలంకన్ బ్యూటీ బికినీ బీచ్ సెలబ్రేషన్, ముంబైలో ర్యాంప్ వాక్ లు, ఐపీఎల్ సీజన్లో డ్యాన్సులు మెరుపులతో ప్రతిసారీ తనదైన ప్రత్యేకతను చాటుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంది. ప్రతిసారీ వేదిక ఏదైనా తానే కేంద్రక ఆకర్షణగా మారుతోంది. ఫ్యాషన్ సెన్స్ పరంగా నిరంతరం యువతరంలో స్పూర్తి నింపుతూనే ఉంది.తాజాగా జాక్విలిన్ స్పెషల్ ఫ్రాక్ లో కనిపించి ఆశ్చర్యపరిచింది. ఇది చూడగానే ఏంటమ్మా ఈ పులి వేషం? అంటూ అభిమానులు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. జాకీ ఈసారి సేవ్ టైగర్స్ అని నినదిస్తుందా? అంటూ కొందరు కామెంట్లు చేస్తున్నారు. అందమైన టైట్ ఫిట్ ఫ్రాక్పై టైగర్ ఫోటోలను ముద్రించిన ప్రింటెడ్ డిజైనర్ డ్రెస్ నిజంగా అందరినీ ఆకట్టుకుంది. బ్యాక్ లెస్, షోల్డర్ లెస్ లుక్స్ సహా రకరకాల భంగిమల్లో జాకీ అదిరిపోయే ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్లో వైరల్గా మారుతోంది.నిజమైన టైగర్ అయినా అలా జాక్విలిన్ ముందు నడుచుకుంటూ వెనక్కి తిరిగి చూడాల్సిందే! అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. జాక్విలిన్ కెరీర్ మ్యాటర్కి వస్తే -వెల్ కం బ్యాక్ 3- మినహా చేతిలో ఎలాంటి ప్రాజెక్టులు లేవు. జైలు నుంచే తన ప్రియుడు సుకేష్ చంద్రశేఖర్ చాలా ప్రాజెక్టులు ఆఫర్ చేస్తున్నాడు. కానీ వాటిని జాకీ తిరస్కరిస్తూ పరువు కాపాడుకునే పనిలో పడింది. మరోవైపు జాక్విలిన్ 120కోట్ల పైబడిన నికర ఆస్తులతో రిచెస్ట్ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతోంది.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.